RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 42 పేజీలు: 04 సోమవారం 28 జులై 2025

# కోపముంటే జైల్లో పెట్టండి




మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి.. మాపై కోపం ఉంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు”అని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేతహరీశ్‌రావుఅన్నారు.నాగర్‌కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తినడం వల్ల 111 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం చేతగానితనం వల్ల, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మేము వస్తున్న విషయం తెలుసుకొని హడావుడిగా పోలీసులను పెట్టి పిల్లలను తీసుకొచ్చి హాస్పిటల్లో చేర్పించారని తెలిపారు. ఇంకొంతమంది విద్యార్థులకు చేతికి క్యాండిల్ తోనే చెట్టు కింద కుర్చీలో కూర్చోబెట్టి చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎందుకు దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు. పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా, వారికి సరైన వైద్యం అందించకుండా ఎందుకు హడావిడిగా తీసుకొచ్చారని ప్రశ్నించారు

# చర్చకు కేటీఆర్ సిద్ధమా?

మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్ వర్సెస్ సీఎం రమేశ్ ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. ఇద్దరి మధ్యలోకి తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రావడం రావడంతోనే కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. సీఎం రమేష్‌ను కరీంనగర్‌కు తీసుకొస్తా.. చర్చకు కేటీఆర్ సిద్ధమా? అంటూ బండి ప్రశ్నించారు. పదేళ్లలో కేటీఆర్ అవినీతిపై సాక్ష్యాలతో చర్చకు వస్తామని చెప్పారు. సీఎం రమేష్ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం లేదంటూనే%ా% సీఎం రమేష్ ఆర్థికసాయంతోనే కేటీఆర్ మొదటి సారి గెలిచారని ఆరోపించారు.



# భారత్ అద్భుత ప్రదర్శన.. మ్యాచ్ డ్రా

మన సాక్షి గొంతుక డెస్క్ ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్, భారత్ మధ్య మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగవ టెస్టు మ్యాచ్ డ్రా గా ముగిసింది.








## యూపీఐ లావాదేవీలపై

# పన్ను లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ “రూ. 2,000కి పైగా యూపీఐ ద్వారా చెల్లిస్తే జీఎస్టీ పడుతుంది!” అని సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో సందేశాలు పంపుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం తాజాగా దీనిపై పూర్తి స్పష్టత ఇచ్చింది.భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ ఇటీవల ప్రజలకు వస్తు, సేవల పన్ను సంబంధించి ఒక ముఖ్యమైన స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతం, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వేదిక మీద రూ. 2,000కి పైగా జరిగే లావాదేవీలపై జిఎస్టి విధించేందుకు ఎటువంటి ప్రణాళిక లేదా ప్రతిపాదన లేదని మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో ప్రకటించారు. ఈ సమాచారం సామాజిక మాధ్యమాల్లో, వార్తా సందర్భాలలో వచ్చిన అపోహలను నివారిస్తుంది.




## చోళ చక్రవర్తి స్మారక

# నాణెం విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ చోళ సామ్రాజ్యంపైనా ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ‘చోళ సామ్రాజ్యం భారతదేశ స్వర్ణ యుగాలలో ఒకటి అని చరిత్రకారులు నమ్ముతారు. చరిత్రకారులు ప్రజాస్వామ్యం పేరుతో బ్రిటన్ మాగ్నా కార్టా గురించి మాట్లాడుతారు. కానీ చాలా శతాబ్దాల క్రితం చోళ సామ్రాజ్యంలో ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా ఎన్నికలు జరిగాయి. ఇతర ప్రదేశాలను జయించిన తర్వాత బంగారం, వెండి లేదా పశువులను తీసుకువచ్చే అనేక మంది రాజుల గురించి మనం విన్నాం’ అని వ్యాఖ్యానించారు. చోళ రాజులు శ్రీలంక, మాల్దీవులు ఆగ్నేయాసియాతో దౌత్య సంబంధాలను పెంపొందించుకున్నారని గుర్తు చేశారు.ప్రధాని మోడీ తమిళనాడులో చారిత్రాత్మక చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ 1 గౌరవార్థం ప్రత్యేక స్మారక నాణెం విడుదల చేశారు



## ఇందిరమ్మ ఇండ్లు

# చారిత్రాత్మక పథకం

మన సాక్షి గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద వారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అనిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే



మన సాక్షి గొంతుక డెస్క్ గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శ్రీకృష్ణ కాలనీలో అభివృద్ధి పనులకు ఊపు

షాద్‌నగర్, జూలై 27 (మన సాక్షి గొంతుక)బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీకృష్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహకారం, అధికారుల సమన్వయం కలగడంతో పనులు విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాలనీవాసుల ఆశయాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ సందర్భంగా స్థానికులు సూర్ణగంటి అర్జున్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అభివృద్ధి పట్ల ఆయన తీసుకుంటున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గాంధీ, శేఖర్ యాదవ్, రాఘవేందర్, రమేష్ బాబు, రవికాంత్ రెడ్డి, నగేష్, సందీప్ రెడ్డి, భాస్కర్ నాయక్, చెన్నయ్య, కేదార్నాథ్, కాటారం రాజు, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీశైలం, ప్రసాద్, రమణ, రాజేష్, నవీన్, భాస్కరరావు, రజనీకాంత్, రాజ్ కుమార్, సతీష్, పర్వతాలు, సునీత, మేనక గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 27విజయభాస్కర్గద్వాల పట్టణంలోని రాంప్రసాద్ బంకెట్ హల్ లో జరిగిన సీనియర్ న్యాయవాది పూజారి శ్రీధర్ గారి కుమార్తె హైకోర్టు న్యాయవాది పుజారి శ్రీలేఖ గారి నిశ్చితార్థం వేడుకల్లో ఎమ్మెల్యే గారి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై కాబోయే నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట దరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,యువ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 27 విజయ భాస్కర్గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం జోగులాంబ గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 151 మంది అభ్యర్థులకు గాను, 129 మంది హాజరయ్యారని, 22 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.కాగా, లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అదనపు కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామచంద్రం, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2024 డి ఎస్సీ అభ్యర్థులకు న్యాయం చెయ్యాలి....



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 27(మన సాక్షి గొంతుక ):తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 2024లో చెప్పట్టిన డి ఎస్ సి నియామకాల్లో ప్రతేక అవసరాలు న్నా పిల్లలకోసం బోదించే స్పెషల్ బి ఈ డి అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేసిందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.శనివారం సూర్య పేట్ జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామం లో నిర్వహించిన సంగమ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన భారత వికలాంగుల హక్కు ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్టం లో అడుగడుగునా వికలాంగ సమాజం పై వివక్ష ప్రదర్శిస్తుందని ముఖ్యం గా 2024లో రేవంత్ రెడ్డి ప్రభుత్వంనిర్వహించిన డీ ఎస్ సి నియామకాల్లో ప్రతేక అవసరాలు న్న విద్యార్థుల కు బోదించే ఉపాధ్యాయ నియామకాల్లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఆదేశాలమేరకు ప్రత్యేకఅవసరాలు ఉన్న విద్యార్థుల కు భోదించే స్పెషల్ బి ఈ డి అభ్యర్థులకు 100%రిక్రూట్ మెంట్ లో డీ ఎస్ సి ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతేక అవసరాలు న్నా వికలాంగుల పిల్లలపై ఉన్న వివక్ష కారణం గానే దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ధి క్క రించి జనరల్ డి ఎస్ సి తరహా లోనే స్పెషల్ డి ఎస్ సి అభ్యర్థులకు కూడ 30%రిక్రూట్ మెంట్ 70% ప్రమోషండ్లు చెప్పటేలా జి వో నెంబర్ 97ను తీసుకు వచ్చి స్పెషల్ బి ఈ డి చేసిన అభ్యర్థులజీవితా లతో చెలగాటం ఆడిందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే 2024డి ఎస్సీ నియామకాల్లో స్పెషల్ డి ఎస్సీ చేసిన అభ్యర్థులకు చేసిన అన్యాయా న్నీ సవరించి సుప్రీం కోర్ట్ ఆదేశాలమేరకు స్పెషల్ బి ఈ డి అభ్యర్థులకు 100%రిక్రూట్ మెంట్ చేయాలనీ ముఖ్యం గా 2024 డి ఎస్ సి లో అర్హత సాధించి రేవంత్ ప్రభుత్వం తీసుకో చిన చట్ట విరుద్ధమైన జి వో నెంబర్ 97కారణం గా నష్ట పోయిన స్పెషల్ బి ఈ డి అభ్యర్థులకు ప్రమోషన్ లో కేటాయించి న 507 పోస్ట్ ల్లో ఇప్పటి వరకు కేవలం ప్రమోషన్ లకు 126మంది కి అవకాశం కల్పించగా మిగిలిన 381పోస్ట్ లకు స్పెషల్ డి ఎస్ సి లో అర్హత సాధించిన విద్యార్థుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించి స్పెషల్ బి ఈ డీ అభ్యర్థులకు న్యాయం చేయడం తో పాటు అసెంబ్లీ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ మేరకు పింఛండ్లు 6000 ఇచ్చి ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పించి రాష్టం లో కాలిగా ఉన్న బ్యాక్లగ్ ఉద్యోగలను గుర్తించి వెంటనే రాష్టం లో వికలాంగుల ఆట్రా సిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి పార్లమెంట్ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ మేరకు రాష్టం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ కల్పించి న తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించెందుకు ముందు కు రావాలని లేకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందోళన కార్య క్రమాలను ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. సంగం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశం లో సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈ దయ్య బాబు విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు వాక్ డోత్ లాల్ సింగ్ కృష్ణ కిషోర్ దుస్సా సతీష్ గజ్వేల్లి రమేష్ లక్ష్మణ్ బక్కయ్య జగన్ బ్రహ్మయ్య కేశవ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్.భారత రత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బయ్యపు. ప్రభంజన్ రెడ్డి సౌజన్యం తో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంట్లపల్లి, గోదావరిఖని ప్రధాన కూడలి వద్ద ఉన్న డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం విగ్రహం ని స్వచ్ఛందంగా కడిగి, పాల తో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి, ఒక్క నిమిషం పాటు మౌనం వహించారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు.పేపర్ బాయ్ నుండి మన భారత దేశపు అత్యున్నత పదవిగాంచిన మేధావి మాజీ రాష్ట్రపతి డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం అని అన్నారు.రాష్ట్రపతి పదవి కి ముందు ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడని, మన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.క్షిపణి సాంకేతిక అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులు కలాం అని వివరించినరు.ప్రతి ఒక్క విద్యార్థి ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రాంతానికి, దేశానికి వారి వారి రంగాలలో సేవలను అందించాలని కోరారు. ఆ తరువాత శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సూర్యదేవర. జ్యోతి మాట్లాడినారు. అబ్దుల్ కలాం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎంతగానో ఇష్టపడిన మహనీయుడు అని తెలిపారు.క్షిపణి ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడని, భారతదేశ పోఖ్రాన్, అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక పరిశోదనలు విజయవంతం చేసి, రాజకీయ పాత్ర పోషించాడని వర్ణించారు.కలాం విగ్రహం కు ఆమె పూలు సమర్పించారు.అనంతరం అక్కడి స్థానికులకు స్వీట్స్ పంపిణి చేసారు.ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కలాం వర్ధంతి వేడుకలలో ప్రత్యేక అతిథులు గా తాజా మాజీ కార్పొరేటర్లు,నాయకులు పాతపెల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్,బాల రాజకుమార్ లతో కూడ పూల మాలలు వేయించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు సాగర్, శ్రీధర్,రవి, పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో డాక్టర్ అబ్దుల్ కలాం 10వ వర్ధంతికి ఘన నివాళులు




మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 27 విజయ భాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరియు1998- 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్ర వేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్ పద్మవిభూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం భౌతిక ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నాలుగు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తగా సైన్స్ అడ్మినిస్ట్రేటర్గా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఇస్రో అంతరిక్ష కార్యక్రమం సైన్స్ అభివృద్ధి ప్రయత్నాలు బాలిస్టిక్ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందాడు. పోక్రాన్ 2 అను పరీక్షలలో అతను కీలకమైన సంస్థాగత సాంకేతిక మరియు అనువర్తన ఆయుధాలు అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన రాజకీయ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం గారు. అన్నిటికంటే మించి ఆయన దేశభక్తుడు భారత మాత సేవలో తరించిన నిజమైన భారతీయుడు అబ్దుల్ కలాం, విద్య స్వాప్నికుడు కళా ప్రేమికుడు నిరంతర శోధకుడు విశ్వమానవుడు మహా దేశభక్తుడు ముగ్గురమ్మల నమ్మిన శాస్త్ర వేత్త తత్వవేత్త నిప్పులు చిమ్ముతూ నింగికేగే క్షిపణి అతడు ప్రేమ నింపుతూ గుండెను తాకి మనిషి అతడుఒక తరం యువ జనాన్ని నడిపించిన సారధి స్వాప్నికుడు విశ్వమానవుడు నిరంతర బోధకుడు శోధకుడు మన త్యాగాలే రేపటి పిల్లల భవిష్యత్తు అని నమ్మిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాంగారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తూముకుంట కిష్టన్న, భీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, భీమ్ ఆర్మీ నాయకులు బలిగెర మోజెస్,1998- 99 పూర్వ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల కోసం బీసీ సేన దూసుకెళ్తోంది!



షాద్ నగర్., జూలై 27 (మన సాక్షి గొంతుక):బీసీ సామాజిక వర్గానికి రాజకీయ, సామాజిక న్యాయం సాధించేందుకు బీసీ సేన గ్రామ స్థాయిలో పటిష్టంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో కొందుర్గు మండలంలోని బైరంపల్లి గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఏర్పాటైనది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐలాపురం రమేష్, ఉపాధ్యక్షులు గౌరి శంకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రశేఖర అప్ప పాల్గొన్నారు. ఆయన నూతనంగా ఎన్నికైన కమిటీని ప్రకటించారు.నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి గ్రామ అధ్యక్షుడు: కుంటోల్ల యాదయ్య,ఉపాధ్యక్షులు: నాగులపల్లి నర్సింలు,ప్రధాన కార్యదర్శి: బోడ మల్లేష్,కార్యదర్శి: కావలి యాదయ్య కోశాధికారి: కేశగూడెం ఆంజనేయులు,బీసీ సేన యువజన సంఘం నాయకత్వం ఇలా ఏర్పడింది:యువజన అధ్యక్షుడు: కంటె మల్లేష్,ఉపాధ్యక్షుడు: ఫిరంగి భూపాల్,ప్రధాన కార్యదర్శి: మంగలి ప్రవీణ్కోశాధికారి: కేశగూడెం చంద్రశేఖర్ కొత్తగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, బీసీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, బీసీల సామాజిక చైతన్యం కోసం కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, షాద్నగర్ టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు రవి, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో,పాల్గొన్నారు.గ్రామస్థాయినుంచి రాష్ట్ర స్థాయికి బీసీ సేన ఉద్యమం వేగంగా సాగుతుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 28 జులై 2025

## వికలాంగుల పెన్షన్ పెంచాలి.. నదునూరి రఘు మాదిగ...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 27 హైదరాబాద్ వికలాంగుల పెన్షన్ రూ 6 వేల కు పెంచాలని , వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత , గీత , బీడీ కార్మికుల పెన్షన్ రూ 4 వేల కు పెంచాలని , అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికైత్వరలో హనుమకొండలో జరుగు సన్నాహాక సభకు విచ్చేస్తున్నమహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఆదివారం ఉదయం వికలాంగుల చేయూత పెన్షన్దారులతో సమావేశం పెద్దాపూర్ గ్రామ అధ్యక్షులు ఎలుకాటి అనిల్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడారు. అనంతరం పెద్దాపూర్ గ్రామ వికలాంగుల , చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించడం జరిగింది. వికలాంగుల కమిటీ అధ్యక్షులు సిద్ధోజు రాజమౌళి ,ఉపాధ్యక్షులు రాయరాకుల సమ్మయ్య ,ప్రధాన కార్యదర్శి గోనె రమణ ,కార్యదర్శి కాటబత్తిని రమేష్ ,కార్యవర్గ సభ్యులు కొమ్ముల కోమలచేయూత పెన్షన్దారుల కమిటీ అధ్యక్షురాలు కొమ్ముల స్వరూప ,ఉపాధ్యక్షురాలు బర్రె కొమరమ్మ ,ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నీలమ్మ ,కార్యదర్శి బండ ఐలమ్మ ,ప్రచార కార్యదర్శి కొంగరి ఎల్లమ్మ ,కార్యవర్గ సభ్యులు నర్మెట కొమురమ్మ ,వితంతువుల కమిటీ అధ్యక్షురాలు కోలగాని అన్నమ్మ ,ఉపాధ్యక్షురాలు బర్రె కోమల ,ప్రధాన కార్యదర్శి తిక్క సరోజన ,కార్యదర్శి మత్తే సుహాసిని ఈ కార్యక్రమంలో నద్దునూరి రఘు మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు ,వేల్పుల గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత కి ధన్యవాదాలు తెలిపిన మడిపెల్లి మల్లేష్




మన సాక్షి గొంతుక ప్రతినిధి గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పాత రెండోవ డివిజన్,నూతనంగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ పీకే రామయ్య కాలని స్కూల్ లో చదువుతున్న సుమారు 90 మంది చిన్నారులు మధ్యాహ్న భోజన సమయంలో చెట్ల కింద కూర్చొని పిల్లలు బోజనాలు చేస్తుండగా కుక్కలు,పందులు వచ్చి పిల్లలను ఇబ్బందులు పెడుతున్నాయని స్కూల్ హెడ్ మాస్టర్ చిగురు వసుంధ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు తెలపడంతో,పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యను రామగుండం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు స్పందించి (ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ )వారికి లెటర్ రాసి చిన్నారులకు చక్కని డైనింగ్ హాల్ నిర్మాణం చేయాలని ఎన్టీపీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఎన్టీపీసీ, సిఎస్ ఆర్ నిధులతో ఆరు నెలల క్రితం ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మధ్యాహ్నం భోజనం చేయడం కోసం డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది. స్కూల్ గ్రౌండ్ లో నిర్మాణం చేసిన డైనింగ్ హాల్ చుట్టూ మట్టి ఫీలింగ్ కోసం ఆరు నెలలుగా అధికారుల చుట్టూ తిరగగా ఎట్టకేలకు ఆదివారం రోజున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారి ఆదేశాలతో స్కూల్ గ్రౌండ్ లో మట్టి ఫిల్లింగ్ చేయడానికి అధికారులు ముందుకు వచ్చారని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు వర్షాలు పడితే చెరువును తలిపించేలా ఉంటుందని పిల్లలు అటు వైపుకు వెళ్ళితే ఆ నీళ్లలో పడే ప్రమాదం ఉందని గ్రౌండ్ లో మట్టి పోయాలని ఆరు నెలలుగా ఎన్టిపిసి అధికారుల ఆఫీస్ ల చుట్టూ తిరగడం జరిగిందని ఈరోజుతో మా పీకే రామయ్య కాలనీ స్కూల్ లో చదువుకునే పిల్లల ఇబ్బందులు తొలిగిపోయాయని స్కూల్ యొక్క పరిస్థితిని తెలిపిన వెంటనే స్కూల్ లో మట్టి పోయాలని ఎమ్మెల్యే గారు మరియు జిల్లా కలెక్టర్ లెటర్ ఇవ్వడంతో మున్సిపల్ మరియు ఎన్టీపీసీ అధికారులు స్పందించి ముందుకు వచ్చి స్కూల్ కాంపౌండ్ గ్రౌండ్ లో మట్టి పోయడానికి అధికారులు ముందుకు వచ్చారని దాదాపు 18 సంవత్సరాల నుండి గత పాలకులు గాని,అధికారులు గాని పట్టించుకోలేదని,మల్లేష్ అసహనం వ్యక్తం చేశారు స్కూల్ పిల్లల ఎదుర్కొంటున్న సమస్య ను గౌరవ ఎమ్మెల్యే గారికి తెలపడంతో వెంటనే అధికారులకు లెటర్ రాసి మా సమస్య ను పరిష్కారం చెయ్యడం జరిగిందస్కూల్ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్య ను పరిష్కారం చేసిన రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న కు మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారికి, అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి అరుణ శ్రీ గారికి,ఎన్టిపిసి,మరియు సిఎస్ ఆర్, హెచ్ ఆర్, కార్పొరేషన్ అధికారులకు,ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా గారికి స్కూల్ పిల్లల తరుపున మరియు మా డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్

## బి ఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, జులై 27. క్యాతన్ పల్లి ఎక్స్ రోడ్ జాతీయ రహదారిపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకురాలు పార్వతి విజయ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని మహిళా సమైక్య తరఫున డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి పై బి ఆర్ఎస్ ప్రభుత్వం లే నిపోని అబండాలు వేస్తూ ఆరోపణ, చేయడం సిగ్గుచేటు అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పేద ప్రజలు మూడు పూటలా సన్న బియ్యం తింతున్నారంటే ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసి దోచుకొని దాచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన మీరు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని విమర్శించడం ప్రజలందరూ మిమ్మల్ని ఛీకొడుతున్నారన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని మెచ్చుకొని రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ టెంకి విజయ, బెదిరి లక్ష్మి, పద్మ, కల్పన, విజయలక్ష్మి, సీతా, రాజేశ్వరి, శారద, తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఆలస్యం అధికారుల
## నిర్లక్ష్యమే... ఎం. పి. గడ్డం వంశీ కృష్ణ



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా.రామగుండం నియోజకవర్గం. పారిశ్రామిక ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో మంజూరైన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. అసలే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి వంద కోట్ల రూపాయల నిధులను కేటాయించి, ముందుకు వచ్చిన జిల్లా పరిపాలన అధికారులు మాత్రం ఈ ప్రాజెక్టు ని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ అంశాన్ని ఎం. పి. గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్ లో ప్రస్థావిస్తూ జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాజెక్ట్ నత్తనడకన సాగుతుందని ఆరోపించారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం లో వేలాది మంది కార్మికులు ఉన్నప్పటికీ, ప్రతి రోజు వందల సంఖ్యలో ప్రాథమిక హెల్త్ సెంటర్ మినహా ఎటువంటి మెరుగైన వైద్య సదుపాయాలు లేవు. అనారోగ్యం తో బాధపడే కార్మికులు హైదరాబాద్ దాక వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆలస్య నిర్మాణ పనులపై కార్మికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణంకు కేంద్రం నిధులు ఇచ్చిన. జిల్లా పరిపాలన విభాగం ఆలస్యం చేయడం పట్ల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవ తీసుకొని వీలైనంత త్వరలో ఈ ఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేయాలని కార్మికులు ప్రజలు కోరుచున్నారు.




## తల్లికి నివాళిగా నిరుపేదలకు అన్నదానం

శంషాబాద్, జూలై 27 (మన సాక్షి గొంతుక):తల్లి అంటే ప్రేమ, త్యాగానికి ప్రతీక. అలాంటి తల్లి నీలమ్మ జ్ఞాపకార్థంగా, ఆమె కుమారుడు అన్నెపు ప్రభు తన మాతృభక్తిని చాటుతూ 2,000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈరోజుల్లో తమ తల్లిదండ్రులను మరిచిపోయే రోజులల్లో, తల్లికి నివాళిగా ఈవిధంగా సామాజిక సేవ చేయడం నిజంగా అద్భుతం. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై, చేతులారా అన్నదానం ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన, "వృద్ధాశ్రమాలపై ఆధారపడే పిల్లల కాలంలో, తల్లి జ్ఞాపకంగా ప్రతి సంవత్సరం సేవల పంట కురిపించే కొడుకు అన్యపు ప్రభు వంటి వారిని గర్వంగా చూడాలి. ఆయన సేవలు ప్రతి యువకుడికి స్ఫూర్తి" అని ప్రశంసించారు. ప్రభు ప్రస్తుతం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. సాంఘిక కార్యకలాపాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటున్నారని పర్వతాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి నందిగామ, గడ్డం జంగయ్య (నందిగామ), ఎస్. మల్లేష్ (గండిపేట), ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, అన్యపు ప్రభు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు. సేవకార్యకర్తలుగా మద్దతు తెలిపినవారు:ఎల్. అరుణ్, శ్రీనివాస్ చారి, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్, దేవులపల్లి ఉదయ్ రాజ్, కావాలి మల్లేష్, శ్రీను నాయక్, పతేంగే ప్రశాంత్, సతీష్ తదితరులు.



## చైతన్యపురి కాలనీ స్పందించిన ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఎమ్మెల్యే. ఠాగూర్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు14వ డివిజన్ కొత్త వ డివిజన్ చైతన్యపురి కాలనీ లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శ్రీ మహంకాళి స్వామి కాలనీ మొత్తం కాలనీ తిరిగి.సమస్యలు తెలుసుకోవడం జరిగింది అత్యధికంగా మురికి కాలువల సమస్య వారి దృష్టికి రావడం జరిగింది వాటిని త్వరలోనే పూర్తి చేయించగలనని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోదండ రామాలయం చైర్మన్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ గారు 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ చైతన్యపురి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నూరి తిరుపతి కన్నూరి సాయి తేజ జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఎన్ సి డబ్ల్యూ సి పాల్గున్నారు




## మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన విష్ణువర్ధన్ గౌడ్

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 27, (మనసాక్షి గొంతుక) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మంద కృష్ణ మాదిగ ఇటీవల పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా చిల్పూరు మండలం, శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన విష్ణు ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్ ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సహా అనేక సామాజిక అంశాల్లో బలంగా గొంతెత్తిన మంద కృష్ణకు పద్మశ్రీ పురస్కారం లభించడం ఎంతో హర్షణీయమని అన్నారు. రానున్న రోజుల్లో సమాజంలోని ప్రజలను చైతన్య పరుస్తూ మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి అత్యున్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# నామకరణకు హాజరైన బి ఆర్ ఎస్ తోట ఆగయ్య

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండల కేంద్రంలో ముస్తాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మెంగని బాల్ లక్ష్మి మనవని నామకరణం కు హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ తోట ఆగయ్య ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు,జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్,%దీ=వా% నాయకుడు అల్లం లక్ష్మణ్, %దీ=వా% పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్,కేటీఆర్ సేన ముస్తాబాద్ తంగళ్లపల్లి మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్, వంగూరి దిలీప్,సుంచు గణేష్, తదితరులు పాల్గొన్నారు



# వైద్యులు కనిపించే భగవంతునితో సమానం:

మన సాక్షి గొంతుక ప్రతినిధి శంకర్‌పల్లి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఆరోగ్య తెలంగాణ సాధించడమే లక్ష్యంగా వైద్యులు కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల మహేశ్వరం, ఎమ్మెల్యేలు యాదయ్య, సబితా ఇంద్రారెడ్డి సూచించారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ వార్డులో ప్రముఖ వ్యాపారవేత్త బెజుగం రాజేశ్వర్, డా. వినయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాణ: ఆసుపత్రిని ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు కనిపించే భగవంతునితో సమానమని, పేద ప్రజల ప్రాణాలను కాపాడుతూ మంచి వైద్యం అందించాలని సూచించారు. వైద్యో నారాయణో హరి: అంటే వైద్యులు దేవుడితో సమానమని అనే సూక్తిని గుర్తెరిగి వ్యాపార ధోరణితో కాకుండా సేవా భావంతో చికిత్సలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, ఆయా పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, పట్టణ వివిధ ఆస్పత్రుల డాక్టర్లు సిబ్బంది ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా బీరప్ప బోనాలు

మేడిపల్లి/ మన సాక్షి గొంతుకబోడుప్పల్ మున్సిపల్ కార్పోరెషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆద్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయమైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు.తెలంగాణ లో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు.పిల్లపాపలు చల్లగుండాలని మొక్కులు తీర్చుకున్నారు.బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు.ఈకార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ,సారి కురుమ సానికె శశికుమార్ కురుమ,కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ,ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సింహ్మా కురుమ,కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు కురుమ,బండ బీరప్ప కురుమ,జోగు మల్లయ్య కురుమ,బెల్లపూరి మధు కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ,జోగు సుధాకర్ కురుమ,మాల్ల కృష్ణ కురుమ,బడికె సోములు కురుమ,వాసూరి యాదగిరి కురుమ,కాటం స్వామి కురుమ,నకిర్త సోములు కురుమ,సోమరాజ్ కురుమ,సానికె యాదగిరి కురుమ,కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి.శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించి వారికి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు.సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# వైయస్ అభిమాలను గుర్తించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేటతెలంగాణలోని వైయస్సార్ టిపి పార్టీ పెట్టి వైఎస్ఆర్ అభిమానులను ఇబ్బందులకు గురిచేసిన వైఎస్ షర్మిలమ్మ ఇప్పటికైనా వైయస్ఆర్ అభిమానులను గుర్తించాలి వైయస్సార్ టిపి నాయకులు ముద్దు ప్రవీణ్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ,ఆనాడు కాంగ్రెస్ కు సపోర్ట్ చేయమని షర్మిల చెప్పారు వైయస్సార్ ను ప్రేమించే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోరావడానికి మా వంతు కృషి చేశామని, అప్పటి నుంచి వైఎస్ఆర్ అభిమానులను కాంగ్రెస్ పార్టీ ఒక్క పదవి కూడా ఇవ్వలేదని వారిని ఒక జెండా కూలిగా చూస్తుంది షర్మిలమ్మ గుర్తించి కాంగ్రెస్ పార్టీలో వారికి స్థానిక ఎలక్షన్లో అవకాశాలు కల్పించాలని వైయస్సార్ మరియు జగన్ అభిమానిగా కోరుతున్నాను అని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద అనే కుట్రలు తెరలేపుతున్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రజలకు తగిన బుద్ధి చెబుతారని,జగన్మోహన్ రెడ్డిని ఏ విధంగా అరెస్టు చేయాలి ఏ విధంగా ఇబ్బంది పెట్టాలని చూడడమే తప్ప ప్రజా పరిపాలన గాలికి వదిలేసారని అన్నారు, ఎన్ని అటాంకులు ఎదురైనా కార్యకర్తలను కాపాడుకుంటూ 2029 లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతాడుఅని అన్నారు,జగన్మోహన్ రెడ్డికి పోరాటాలు కొత్త గాదు జైలు కొత్త కాదు అవమానాలు కొత్త కాదు వెన్నుపోటు రాజకీయాలకు చూడనివి కావు అలాంటివి చేసిన తట్టుకునే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని గర్వంగా ఉంది జగన్మోహన్ రెడ్డి అభిమానులకు మాత్రమే సొంతం రెండు రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా నాయకుడు కలిసి తెలంగాణలోని పరిస్థితులను జగన్ కు వివరిస్తామని ఉన్నారు.

# జల్ పల్లిలో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్.



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపాలిటీ లో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి, బోనాల పండుగ సందర్భంగా వై యాదగిరి మాట్లాడుతూ గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ బోనాలు సమర్పించుకోవడం జరిగింది. జలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలందరి పైన.. అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా నిండు నూరేళ్లు ఉండాలని ఆ యొక్క గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై శివకుమార్, పోతురాజు వై శ్రీనాథ్. రోహిత్ పాల్గొన్నారు

# సీసీఎస్ పోలీసులపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలి




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంఘీ ఎలేందర్ సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చిన ఒక దారుణ సంఘటనపై మట్టేవాడ సీసీఎస్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు.బాధితుడు ఈసం ప్రభాకర్ ఆదివాసీ సముదాయానికి చెందినవాడు.మమునూరు లోని ఓ దేవాలయంలో గత నెల 29న జరిగిన చోరీ ఘటనను ఆధారంగా చేసుకొని,వరంగల్ సీసీఎస్ పోలీసులు అతన్ని విచారణ పేరిట రెండురోజులుగా కస్టడీలో పెట్టి,మానవత్వాన్ని లఘించేట్టుగా తీవ్రంగా హింసించి,పట్టాలతో కొట్టి నేరం ఒప్పించినట్లు బాధితుడి భార్య ఈసం స్వరూప తెలియజేసారు.ఈ అమానవీయ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఒక నిరపరాధ ఆదివాసీ పౌరుడిని నిర్దాక్షిణ్యంగా కొట్టి,నేరం ఒప్పించే ప్రయత్నం చేయడం పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచుతోంది.ఇది కేవలం న్యాయ ఉల్లంఘన మాత్రమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన కూడా.అటువంటి బాధ్యతా రహిత చర్యలపై నిజమైన న్యాయం జరగాలి.అందుకే మేము డిమాండ్ చేస్తున్నాయి సీసీఎస్ పోలీసులపై సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని,బాధితుడికి న్యాయం చేయాలని,అతని కుటుంబాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేయడమైనది.



# అత్తమ్మకు నివాళిగా 2,000 మందికి అన్నదానం

శంషాబాద్, జూలై 27 (మన సాక్షి గొంతుక)జ్ఞాపకాలు మాటల్లో కాదు... సేవల్లో ఉండాలి" అనే భావంతో ఇండిగో ఎయిర్‌లైన్స్ మేనేజర్ ఎల్.ఆర్. అరుణ్, తన అత్తమ్మ నీలం నీలమ్మ గారి 9వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శంషాబాద్‌లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సుమారు 2,000 మంది నిరాహారులకు ఆహార సదుపాయం కల్పించారు.ప్రతి ఏడాది ఈ విధంగా అత్తమ్మ జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం నిర్వహిస్తూ, పెద్దల మనసులో మిగిలే జ్ఞాపకాలను జీవంతంగా నిలుపుతున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ %-% "ఈ యాంత్రిక యుగంలో మానవత్వాన్ని గుర్తు చేసే కార్యక్రమాలే సమాజానికి స్ఫూర్తి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మనకి ఆదర్శం" అని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు నీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.ఈ సేవలు సామాజిక మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయం వ్యక్తమైంది.

# శతాధిక వృద్ధురాలు బేతి సమ్మక్క అస్తమయం




మన సాక్షి/ వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఉర్సు- కరీమాబాద్ 40వ డివిజన్ ఉర్సు దర్గా ప్రాంతానికి చెందిన శతాధిక వృద్ధురాలు 103 సంవత్సరాల బేతి సమ్మక్క పరమపదించారు.ఐదుగురు కొడుకులు,ముగ్గురు బిడ్డలు 50 మంది మనవళ్ళు ముని మనవళ్లతో సంపూర్ణ జీవనాన్ని కొనసాగించిన సమ్మక్క ఇటీవలనే అనారోగ్యం పాలై ఈరోజు పరమపదించారు మంచికి మారుపేరు,సహనశీలి,మానవత్వ,పెద్దరికం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపుతో ఈ ప్రాంతంలోని అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిన సమ్మక్క మరణం సందర్భంగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి,తోట సంపత్ కుమార్,పొన్నం హరినాథ్,రాజేశ్వర్ హాలో పూలదండలు వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు మరియు ఉర్సు ప్రాంత ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.


# యంసిపిఐ(యు)వరంగల్ నగర కార్యదర్శిగా మాలోతు సాగర్,సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్

-నగర సమగ్ర అభివృద్ధినీ గాలికి వదిలేసినా ప్రభుత్వాలు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):యంసిపిఐ(యు) వరంగల్ నగర ప్లీనం తేదీ 26/7/2025న కరిమాబాద్ లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మరియు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పార్టీ వరంగల్ నగర నూతన కమిటీ 25మందితో ఏర్పడినట్లు నూతన కార్యదర్శిగా మాలోతు సాగర్,సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్ నగర కార్యదర్శి వర్గ సభ్యులుగా నర్ర ప్రతాప్ ముక్కెర రామస్వామి ఎగ్గెని మల్లికార్జున్ ఐతం నగేష్ మాలోతు ప్రత్యూష నగర కమిటి సభ్యులుగా మాలి ప్రభాకర్,అప్పనపురి నర్సయ్య,నలివెల రవి,పరిమళ గోవర్ధన్ రాజు,తాటికాయల రత్నం,గణేపాక ఓదెలు,సింగారపు దాసు,ఎండీ అక్బరుద్దీన్.నల్లెల రాజేందర్,రాయినేని ఐలయ్య,బాపు రామస్వామి,కందగట్ల రఘుపతి,కె.స్వప్న,పోలేపాక రవీందర్ దాశారపు అనిల్,వెలుగు మాధవిలను ఏకగ్రీవంగా గరంలో నిరుద్యోగుల సంఖ్య రోజూరోజు పెరుగుతున్న యువతకు ఉపాధి లేక పేదమార్గం పడుతున్నారని మత్తుకు బానిసవుతున్నారని ఉపాధి పెంచే మార్గాన్ని ప్రభుత్వం వదిలేసిందన్నారు.కార్మికవర్గం నిజావేతనాలు రోజు రోజుకు పడిపోతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీస్తుకొస్తున్న 4 లేబర్ కొడ్స్ మూలంగా ఆధునిక బానిసలుగా కార్మిక వర్గం మారాబోతుందని ఇప్పటికే 8గంటలు పనిని తొలగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభ్యుత్వాలు జీలో 282 జరిచేసింది దీనితో కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోబోతున్నారని నగర టూరిజం,కాకతీయుల కాలం నాటి కట్టడాలు శిద్దిలవ్యవస్థలో ఉన్నాయని నగరంలో అగర్తల్ చెరువు అన్యాక్రాంతం అవుతుందన్నారు.స్మాట్ సిటీ పేరుకే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడా! అన్నా సందంగా ఉందని వరంగల్ నగరంలో ప్రభుత్వం భూములు ప్రవేటు వ్యక్తుల చేతుల్లోకి చేరుతున్నా పేదలకు ఇంటి జాగా దక్కడం లేదన్నారు.ప్రభుత్వం పథకాలు ప్రచారానీకె ఉపయోగపడుతున్నాయి తప్ప పేదలకు కాదనీ మహిళలు సామాజికంగా ఆర్థికంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని మైక్రో ఫైనాన్స్ బారినపడుతున్నారని నగరంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయని.దీనితో ప్రజలు ఆదాయలు తగ్గి అప్పుల బారినపడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోవు రోజులో ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కరానికి జరిగే పోరాటాలకు ప్రజలు సహకరించాలని సాగర్ పిలుపు నిచ్చారు.తనపై నమ్మకంతో నగర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 28 జులై 2025



## మరకత లింగేశ్వరుడి సేవలో రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం అన్నదాత షెడ్డు దాత, రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి మాజీ అడిషనల్ ఎస్పీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్, యాదయ్య పాల్గొన్నారు.




## ఎల్బీనగర్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారంబిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని ఓల్డ్ ఏజ్ హోమ్ లో కేక్ కట్ చేసి వృద్ధులకు, నాయకులకు, కార్యకర్తలకు కేక్ తినిపించారు. అనంతరం వృద్ధులకు మధ్యాహ్న భోజనం, దుప్పట్లు, పండ్లు, నిత్యావసర కిరాణా సామాగ్రిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకుడు శేఖర్, బాశెట్టి అజయ్ కుమార్, రవి యాదవ్, ప్రవీణ్ చారి, శైలేష్ యాదవ్, సాయినాథ్, రాజ్, పవన్ గౌడ్, వెంకట్, రిషి గౌడ్, వల్లి, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



జులై 27 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మృతి చెందిన కొండ ఆనంద్ కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న,నాయకులు కోర బిక్షపతి, నాతి రాజు, ఎలిమినేటి ఎల్లెందర్, సోలిపురం ఉపేందర్ రెడ్డి, కొండపల్లి అబ్బ సాయిలు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, గర్జస్ లింగయ్య, కోరే కృష్ణ, కోరే మల్లేష్, లోడి శంకర్, గట్టు విశాల్,లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు,

## ఆనంద్ కు నివాళులర్పించిన పద్మశాలి సంఘం



జులై 27 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రం నివాసి అయిన కొండ ఆనంద్ దశదిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తౌర్ర రమేష్, గర్దాస్ లింగయ్య,నల్ల నరసయ్య,రచ్చ బిక్షపతి,రచ్చ జ్ఞానేశ్వర్, ఎలగందుల శ్రీనివాస్, గుర్రం నరసింహ, బోడ యాదగిరి, గర్దాస్ అనిల్, గుర్రం బిక్షపతి ,గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# పోరాటాలకు సిద్ధమవుతున్నాం

## జర్నలిస్టుల కోసం ఒకటే వేదిక టిడబ్ల్యూజేఎఫ్

### షాద్‌నగర్‌లో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సమావేశం ఘనంగా

### సంఘంలో చేరిన 77 మంది జర్నలిస్టులు




షాద్‌నగర్, జూలై 27 మన సాక్షి గొంతుక ప్రతినిధి):జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, వాటి పరిష్కారానికి పోరాడే ప్రయత్నానికి టిడబ్ల్యూజేఎఫ్ రంగంలోకి దిగింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సమావేశం ఓ నూతన ఉత్తేజానికి నాంది పలికింది.ఈ సందర్భంగా 77 మంది జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకున్నారు. స్థానిక మీడియా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘంలో చేరిన సభ్యులకు





పత్రాలు అందజేయడంతో పాటు, అనేక మంది వృత్తిపరంగా సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు.“గతంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోయింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పట్ల చలించడం లేదు. వృత్తి రీత్యా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలానే ఉన్నాయి. ఆరోగ్య సమస్యలుంటే హెల్త్ కార్డు లేదు. ఉద్యోగ భద్రతపై ఎలాంటి భరోసా లేదు. ఇల్లు, విద్య, ప్రయాణ సౌకర్యాలు అన్నీ గాలికొదిలేలా ఉన్నాయి. ఇకపై టిడబ్ల్యూజేఎఫ్ ఈ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవుతుంది” అని రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య స్పష్టం చేశారు.“ఈ వృత్తి ఎంతో గౌరవనీయం. కానీ జర్నలిస్టులు మాత్రం విలువలేని పరిస్థితిలో ఉన్నారు. పత్రికల్లో, ఛానళ్లలో పనిచేస్తున్నవారికి కనీస వేతనాలు కూడా లేవు. ఎటువంటి రక్షణా చట్టాలు లేవు. ఈ నేపథ్యంలో కేపీ లాంటి అనుభవజ్ఞులు ముందుకు రావడం, సంఘాన్ని బలోపేతం చేయడం అభినందనీయమని” అన్నారు. “ప్రభుత్వం మీడియా వర్గాన్ని మౌనంగా నొక్కిపెట్టే ప్రయత్నాలు మానుకోవాలి. జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. ప్రెస్ కౌన్సిల్ తరహాలో రాష్ట్ర స్థాయి నిఘా బృందం ఉండాలి” అని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు“జర్నలిజం సంపాదన కోసం చేయాల్సిన పని కాదు. ఇది బాధ్యతగా తీసుకోవాల్సిన వృత్తి. కానీ వృత్తిపరంగా ఎదురయ్యే ఆటంకాలకు మద్దతుగా నిలిచే యూనియన్ అవసరం. టిడబ్ల్యూజేఎఫ్ అలాంటి వేదిక. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల వృత్తికి రక్షణ కల్పించాలి. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు, వృత్తి భద్రత, ఫ్యామిలీ భద్రత వంటి అంశాలు నేడు అత్యవసరం” అని అన్నారు.కేపీ సేవలు మరువలేనివి నేతల ప్రశంసలుజర్నలిస్టుగా, రచయితగా, కళాకారుడిగా కేపీ పాత్ర ఎంతో విలక్షణమైంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ విస్తరణకు ఆయన చేసిన కృషి గమనార్హమని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. “సొంత మట్టిలో మళ్లీ పోరాటానికి సిద్ధమవుతున్నందుకు గర్వంగా ఉంది” అని కేపీ పేర్కొన్నారు.పాల్గొన్న జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో టంగుటూరి సంజయ్ కుమార్ (ఆంధ్రజ్యోతి), సారాపు రమేష్ (ఆంధ్రప్రభ), రంగనాథ్ (ఈనాడు), మన్సూర్ అలీ ఖాన్ (సీయాసత్), మచ్చేందర్ (బిఆర్కే), చంద్రశేఖర్ (టీ న్యూస్), ఖాజా పాషా (జీ తెలుగు), రాజేశ్, లక్కాకుల రమేష్, బూర్గుల రమేష్, రాజశేఖర్, దర్శనం శంకర్, అశోక్, మోహన్, గణేష్, మధు, రాజమోని రవీందర్ గౌడ్, బాలు, సాయినాథ్ రెడ్డి, మాల్చలం రాము, ఖాజా షబ్బీర్, శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి:జర్నలిస్టులు ప్రజాస్వామ్య స్తంభాలు. ప్రభుత్వ తప్పిదాలను చూపుతూ, ప్రజల సమస్యల కోసం ఎడతెగని పోరాటాలు చేస్తున్నారు. అలాంటి వృత్తి ధీరులకు బాసటగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. చర్యలతో స్పందించండి”



## వడ్డేపల్లి.నీ కలిసిన మందకృష్ణ మాదిగ. ఎన్. టి. పి సి . విఐపి జ్యోతిభవన్

మన//సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ .జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్ ను ఎన్ టి పి సి గెస్ట్ హౌస్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వంగా కలిశారు మందకృష్ణ మాదిగను జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రం గజమాలతో శాలువాతో మందకృష్ణ ఘనంగా సన్మానించారు కాసేపు మిత్రులు తోటిసరదాగా సమస్యలపై ముచ్చట్లు పెట్టుకున్నారు

## చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తేజశ్రీ




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తేజశ్రీ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై తేజశ్రీ సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై తేజశ్రీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




## జీవో నెం 282 ను వెంటనే రద్దు చేయాలి

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జూలై 27. మందమర్రి డివిజన్ పరిధిలోని రామకృష్ణపూర్ ఏరియా రజక వృత్తిదారుల సంఘం కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బెల్లంపల్లి రిజియన్ కమిటీ సమావేశం వెల్పుల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ఎస్సీ కేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంకే రవి, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, ఎస్సీఈయు కేంద్ర కార్యదర్శి అల్లి రాజేందర్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నా కార్మికులపై మూలిగే నక్కమీద తాటికాయ పడ్డ చందంగా వేతనాలు పెంచకపోగా పనిగంటలు పెంచుతు 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని జీవో నెం 282 ను రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయడం కార్మికులను వంచించడమే అన్నారు. పాలకులు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వదిలి కనీస వేతనాలు పెంచి, పని గంటల పెంపు జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు చేసే కార్మిక వ్యతిరేక విధానాలపై కాంట్రాక్టు కార్మికులందరు మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్పుల కుమారి, గట్టు మహేందర్, ఎస్సీ కేఎస్ శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు, గందం రవి, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి, రాజశేఖర్, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి, నాయకులు పెద్దలచ్చన్న, కుమార్, కేశవ్, శారధ, సంతోషిని, కళావతి, రాజేందర్, శ్రీధర్, రాజయ్య, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది



మన సాక్షి గొంతుక ప్రతినిధి: బెల్లంపల్లి, జూలై 27. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, రుణభీమా పథకంలో13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 యూనిట్లు అందించడం జరిగిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు.తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మాదరి బాలరాజు(ప్రిన్స్) ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన మాదరి బాలరాజు(ప్రిన్స్) ఎన్నికయ్యారు.ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బొప్పని నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఈ మేరకు మాదరి బాలరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నికైన మాదరి బాలరాజు మాట్లాడుతూ.. మండలంలో మాలల సమస్యల పరిష్కారం కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడిగా వల్కి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంటెల శంకర్,యువజన అధ్యక్షుడిగా ముడుసు పవన్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా యానక వేణు, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా గోగు నాగరాజు(టోనీ) లకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్,మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమల అనిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెయ్యల గీత,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్,మాల మహానాడు సీనియర్ నాయకులు కామల్ల రాములు,కామల్ల లింగయ్య,మొసంగి మాజీ సర్పంచ్ యనమల్ల కృష్ణ ప్రసాద్, దేవదానం,భూతం ముత్యాలు, జంగాల పురుషోత్తం,కోరే సుధాకర్,మాదరి సునీల్, చింతపల్లి సత్యనారాయణ, గండమల్ల సాగర్ మండలంలోని మాల మహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండగగా నాభిశిల (బొడ్రాయి) తృతీయ వార్షికోత్సవం, బోనాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం, బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయ్యారు. అయన ముందుగా గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు కొలువైన సీతల దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయపోల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి నాభిశిల (బొడ్రాయి) పండుగను నిర్వహిస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా గ్రామంలోకి వివిధ గ్రామాల నుంచి బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతల దేవి అమ్మవారికి, మైసమ్మ , పోచమ్మ అమ్మవార్ల బోనాలను మహిళలు ఎంతో చక్కగా ముస్తాబు చేసి, సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు దరువులతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాల శ్రీనివాస్ రెడ్డి, పిట్టల శేఖర్, మూర్తి జంగారెడ్డి, రాములు, ప్రభాకర్ రెడ్డి, రాసురి శ్రీశైలం, బుయ్య శివశంకర్, ఆర్కె ప్రవీణ్, దోర్నాల శేఖర్, సికిందర్ రెడ్డి, టోనీ, శ్యామ్లాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 27, (మన సాక్షి గొంతుక) :స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి చికిత్స అనంతరం హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదివారం మండల బిఆర్ఎస్ ముఖ్య నేతలు పరామర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నియమించిన బిఆర్ఎస్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు ప్రజలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మాచర్ల గణేష్ గౌడ్, తాటికొండ సురేష్ కుమార్, కనకం గణేష్, ఇనుగాల నరసింహారెడ్డి, అక్కిరెడ్డి అగారెడ్డి, గుండె మల్లేష్, ఒగ్గు రాజు, కలకోల అనిల్, కర్ణాకర్ రెడ్డి, పొన్న సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## జి.వో నెం.282 ను రద్దు చేయాలి.



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకోవాలని జి ఎల్ బి కె యు (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గం॥ల పని దినాన్ని 10 గం॥లకు పెంచుతూ జులై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గం?ల పని దినాన్ని చట్టబద్ధం చేసింది. ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారనీ అన్నారు.ఈ జీ.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గం॥ల నుండి 10గం॥లకు పెంచింది. వారంలో 48 గం॥ల పని దినం మించరాదని పేర్కొన్నది.అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది. ఈ జి.వో పల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నది.ఇది పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకుర్చదనీ అన్నారు.కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్సు అమలు చేసేందుకు ఉవ్విళ్ళురితున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాధించిన 10 గం॥ల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకుతీసుకరావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు..జులై 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతన్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం సరైంది కాదని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ....ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు డి లచ్చన్న సిహెచ్ ఐలయ్య రాజన్న రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## కన్నుల పండగగా నాభిశిల (బొడ్రాయి) తృతీయ వార్షికోత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) మూడవ వార్షికోత్సవం, బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు కొలువైన సీతల దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయపోల్ గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి నాభిశిల (బొడ్రాయి) పండుగను నిర్వహిస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా గ్రామంలోకి వివిధ గ్రామాల నుంచి బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతల దేవి అమ్మవారికి, మైసమ్మ , పోచమ్మ అమ్మవార్ల బోనాలను మహిళలు ఎంతో చక్కగా ముస్తాబు చేసి, సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు దరువులతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వర్షాలు బాగా కురిసి రైతులు పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో సల్లంగా వర్ధిల్లాలని అన్నారు.

## తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా తరాల చంద్రబాబు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా తరాల చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభల్లో జిల్లా కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు.అదేవిధంగా 25 మందితో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఈ జిల్లా కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పంపర మల్లేశం,జిల్లా అధ్యక్షులుగా తరాల చంద్రబాబు,జిల్లాప్రధాన కార్యదర్శిగా మునిగెల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులుగా వడపల్లి రాజు,చొప్పరి బిక్షపతి,కూరాకుల శ్రీనివాస్,కాటా కృష్ణ,సహాయ కార్యదర్శులుగా నాయిని రామస్వామి,పిట్టల స్వరూప,దండు కుమార్,కండ్లకొల్ల కిషన్,దుస్సరి నాగరాజు,జిల్లా కోశాధికారిగాలింగనబోయిన రాజు,జిల్లా కమిటీ సభ్యులుగా గోనెల వెంకన్న,చింతల శ్రీనివాస్,ఉదరి కవిత,అన్నెపు రమేష్,నీరటి సోమయ్య,బండి సంజీవులు,బోళ్ల రాఘవులు,ఆరుగురు కో ఆప్షన్ సభ్యులతో ఏకగ్రీవంగా మహాసభ కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు.అనంతరం మహాసభ పలు తీర్మానాలకు ఆమోదం తెలిపామని తెలియజేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## బిసి కళాకారులు తరలిరావాలి

### తెలంగాణ ఉద్యమకారులు,గాయకులు దరువు అంజన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఈనెల 28న హైదరాబాద్ జరుగుతున్న బిసి కళాకారుల ఆత్మీయ కలయికకు జనగామ నుండి బిసి కళాకారులు తరలిరావాలని ఓయు జెఏసి చైర్మన్,తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న అన్నారు.ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అద్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ బిసి కళాకారుల అభివృద్ధి,సంక్షేమం కోసం రాష్ట్రస్థాయి ఆత్మీయ కలయిక ఎర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో పలు విషయాలపై నిర్ణయాలు,భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని,అలాగే రాష్ట్ర కమిటి ఎన్నిక జరుగుతుందని అన్నారు.జనగామ జిల్లా నుండి బిసి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దరువు అంజన్న కోరారు.ఈ సమావేశంలో కళాకారులు మోహన్ బైరాగి, వి.వెంకటాచారి,జి.కృష్ణ,అయిలా సొమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,చిలుమోజు సాయికిరణ్,లగిశెట్టి ప్రభాకర్,గడ్డం మనోజ్ కుమార్,డాక్టర్ వేముల సదానందం,పొట్టబత్తిని భాస్కర్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ బోనాల ఉత్సవంలో శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లాఈ వేడుకను శ్రీ శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ కమిటీ ఘనంగా నిర్వహించగా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవంలో భాగంగా పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత శోభాయమానంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ అని పేర్కొన్నారు. దేవతలకు బోనాలు సమర్పించడం ద్వారా ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం మరియు శాంతి కోసం ప్రార్థించినట్లు తెలిపారు.కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి



మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘణపురం:కుక్కల దాడిలో 12 గొర్రెలు చనిపోయిన ఘటనలింగాల ఘణపురం మండలం జీడికల్ గ్రామంలో ఆదివారంచోటు చేసుకుంది.గ్రామంలోని కొండబోయిన రాములుకు చెందిన12 గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపేశాయని గ్రామస్థులు తెలిపారు.గ్రామంలో కుక్కలబెడద ఉందని గ్రామ పంచాయతీ అధికారులకువిన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.గొర్రెల పెంపకం పైనే ఆధారపడిన రాములుకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



## బోనమెత్తిన జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో మున్సిపాలిటీలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదిభట్ల గ్రామ ప్రజలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి:

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి





మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.వరంగల్ పట్టణంలోని ఉర్సు-కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు-మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ...మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు.ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు.జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం,వర్కింగ్ జర్నలిస్ట్...నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు.భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని,తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ,ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరపున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ జర్నలిజం గతం,వర్తమానం,భవిష్యత్తు-మీడియా,ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు.సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్,బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష,తప్పొప్పులు,దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని,అవసరంలేని సాహిత్య పదజాలం,అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కొమ్ముకాస్తున్న అధికారులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

## మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జులై 27.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... విలేకరుల సమావేశం అధికారులను ఆలోచించమని చెప్పడానికి పెడుతున్నానని రాజకీయాల కోసం కాదన్నారు.మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ఈ ప్రాంతం నుండి వెళ్లిపోవడానికి ప్రధాన కారణం చేయని పనులకు బిల్లులు రాయాలని, చేసిన పనికంటే ఎక్కువ బిల్లులు ఇవ్వమనడంతో తన ఉద్యోగం పోతుందనే భయంతో ఈ ప్రాంతం నుండి వెళ్లిపోయారని ఈ ప్రాంత ప్రజలు కోడై కూస్తున్నారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయం అన్నారు.మంచిర్యాల నియోజకవర్గంలో ప్రేమ్ సాగర్ రావు రాబోయే ఎన్నికలలో ఓటమి ఖాయం అయిపోయిందన్నారు. మితిమీరిన అవినీతి, దాడులు, ప్రతి వెంచర్ దగ్గర డబ్బులు వసూలు, తప్పుడు కేసులు, ప్రతి భూములలో తల దూర్చడం వంటివి ఆయన ఓటమికి కారణాలన్నారు.రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానే,మంచిర్యాల నియోజకవర్గంలో గెలిచేది కూడా గులాబీ జెండానే అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం శూన్యం, కార్పొరేషన్ పరిధిలో ఒక ఇల్లు కట్టుకోవాలంటే దళారులు, అధికారులు దోచుకోవడం కోసమే ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు.



ఇప్పుడు ప్రతిపక్షంగా ఈ ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజలకు మానాయకులకు,కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూసుకోవడమే మా బాధ్యత అన్నారు.కొంతమంది అధికారులు రాబోయే ఆపదను ముందే గ్రహించి ఇక్కడి నుంచి వెళ్లిపోయారని, కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేకు కొమ్ముకస్తున్నారని, వాళ్ల పై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.గోదావరిలో ఉన్న ఇసుక ను,మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని దానికి సహకరించిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని కూలగొట్టడానికి సహకరించిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.కోట్లాది రూపాయలతో కట్టిన వెంకటేశ్వర థియేటర్, లక్ష్మీ టాకీస్ జంక్షన్ లను అక్రమంగా కూలగొట్టిన అధికారులను వాళ్ళ జీవితం మొత్తం చట్టపరంగా బాధపడేలా చేస్తామని హెచ్చరించారు.కొండలు మాయం చేస్తున్న, కళ్ళుండి చూడలేని అధికారుల పై భవిష్యత్తులో తప్పకుండా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.తప్పులు చేసి మేము రిటైర్ అయిపోతాం మాకేమవుతుంది అనుకునే అధికారులకు,భవిష్యత్తులో పెన్షన్ కూడా రాకుండా చేస్తామన్నారు.20-06-2025 రోజున బెల్లంపల్లి చౌరస్తాలో మేము ధర్నా చేస్తే 30 మంది మీద ఒక పోలీస్ కానిస్టేబుల్ ప్రజలకు అసౌకర్యం కలిగిందని మాపై కేసు పెట్టారు.అదే రోజు అదే ప్రాంతంలో కాంగ్రెస్ వాళ్ళు ధర్నా చేస్తే వారి మీద కేసు పెట్టని అధికారులు భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడినందుకు చట్టపరంగా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.అక్రమంగా ఏ తప్పులు చేయని మా నాయకులపై అక్రమ కేసులు,అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులను వదిలిపెట్టమ న్నారు.అధికారులు ఈ మూడు సంవత్సరాలు ఇక్కడ పనిచేసి మిగిలి ఉన్న మీ సర్వీస్ అంతా ఇంట్లో కూర్చుంటారో లేక న్యాయంగా భవిష్యత్తులో మీ డ్యూటీ మీరు చేసుకుంటారో నిర్ణయం తీసుకోవాల్సిన సమయం మీ చేతుల్లోనే ఉందన్నారు.ప్రేమ్ సాగర్ రావు ఓడిపోయిన తర్వాత హైదరాబాద్ కు పరిమితం అవుతారని, తప్పు చేసిన అధికారులు ఎక్కడికి పోతార న్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ చేస్తున్న పనులకు కొమ్ము కాస్తే భవిష్యత్తులో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాడి కౌశిక్ రెడ్డి పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్మీట్ లో తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి సూచన మేరకు ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి రాజు ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి ని కలిసి పాడి కౌశిక్ రెడ్డి పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వెదిరె సికింధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి కౌశిక్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో అతనిపై భౌతిక దాడులకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రావుల నాగరాజ్, ఎన్ ఎస్ యు ఐ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ మంచాల్ మండల ఉపాధ్యక్షులు కొల్లోజు విశ్వనాథ్ చారి, ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుకుడాల నరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై మందమర్రి పోలీసుల దాడి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 27.మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, అందిన పక్కా సమాచారంతో మందమర్రి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి రూ. 38,150/- నగదు, 06 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.అంతేకాకుండా తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతినిచ్చి, వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.కట్టా దుర్గారావు,దాసరి నర్సయ్య, పుడమ శివ , గరిక కుమార్, మేకల రాజశేఖర్, కట్టా రమణ, తన్నీరు రవిలను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు.ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మందమర్రి ఎస్సై రాజశేఖర్, సిబ్బంది ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్యలను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ 5వ వర్ధంతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:భారత రాజ్యాంగం జోలికొస్తే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భూస్థాపితం కాక తప్పదని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మస్కు నర్సింహ 5వ వర్ధంతిని ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, ఆదాని, అంబానీ చేతుల్లోనే మోడీ ప్రభుత్వ పాలన నడుస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్టలు మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇప్పటికే 124 సార్లు భారత రాజ్యాంగానికి సవరణలు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగకరంగా కాకుండా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైన సవరణలు మాత్రమే చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో అనేకసార్లు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయాలనుకుంటున్నారు. చరిత్రను కనుమరుగు చేయాలని భారత రాజ్యాంగానికి విరుద్ధంగా 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని తీసుకొచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను జైల్లో కుమ్మేసిందన్నారు. కేరళలోని ఈఎంఎస్ నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని సైతం పడగొట్టిందన్నారు. ప్రజల మధ్య వైశ్యమ్యాలు రెచ్చగొట్టేందుకు కుట్రపూరితమైన విధానాలను ముందుకు తెస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా నిలుస్తున్న రాష్ట్రాలను సైతం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గవర్నర్ వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుతుందని విమర్శించారు. కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలకు సైతం పైసా కేటాయించకుండా వివక్ష చూపుతోందని విమర్శించారు. 42 శాతం బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం మోకాలడ్డు చెబుతుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. 12 గంటల పాటు చెప్పింది చేయాలని, ఇచ్చింది తీసుకోవాలన్న విధానాన్ని అమలు చేస్తుందని మండిపడ్డారు. రైతు చట్టాలను రద్దు చేయాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను మరో మార్గంలో అమలు చేసేందుకే పూనుకుంటున్నదన్నారు. రైతులకు మధ్యతర కరువైందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేవలం ఆర్ఎస్ఎస్, ఆదాని, అంబానీ చెప్పిందే వేదమన్నట్లుగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. విద్య, వైద్య రంగాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఓట్లు సీట్లను సంతలో సరుకులాగా మార్చేసిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాన్యులు పోటీ చేసే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా మార్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిక విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాలక పక్షాలపై సమరశీల పోరాటాలు నర్వహించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం ఎర్రజెండాకు మాత్రమే సాధ్యమవుతుందని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అసమానతలు, దోపిడీ లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టులకే సాధ్యమన్నారు. అన్నగారికి వర్గాల ప్రజల పక్షాన నిలబడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు. కూలీ కోసం, భూమి కోసం, విముక్తి కోసం నాడు.. నేడు ఉద్యమిస్తున్నది కమ్యూనిస్టులు మాత్రమేనని చెప్పారు. వాటి నుండి నేటి వరకు హత్యలు, నిర్బంధాలు, కేసులకు ఎదురొడ్డి కమ్యూనిస్టు మాత్రమే ప్రాణ త్యాగాలు చేశారన్నారు. వీరిలో ఈ ప్రాంత అభివృద్ధి కోసంనిరంతరం శ్రమించిన మస్కు నర్సింహ ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి పి యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే భాస్కర్, సామెల్, రామచదర్, కే జగన్, ఏర్పుల నర్సింహ , కవిత, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం మహిళలకు గొప్ప వరం



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మండలంలోని ముత్యంపేట గ్రామంలో సరస్వతి గ్రామ సంఘ సభ్యురాలు అయిన కటుకూరి రమ్య గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి నుండి ఆర్థిక సహాయంతో జూట్ బ్యాగులు మరియు గార్మెంట్రీ షాప్ ని ప్రారంభించడం జరిగింది. సెర్ప్ ఉషోదయ మండల సమాఖ్య ఏపీఎం చిన్న రాజయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియం చిన్న రాజయ్య, సీసీ కృష్ణ మోహన్, ఆపరేటర్ లక్ష్మీనారాయణ, అన్ని గ్రామాల వివోఏలు, గ్రామ సంఘ అధ్యక్షులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిర మహిళా శక్తి పథకం గొప్ప వరం అని మహిళలు ఎలాంటి బిజినెస్ చేయాలి అన్న ఆర్థికంగా ఉండగలిగినప్పుడే రానించగలరు ఈ పథకం ద్వారా మనం పెట్టె బిజినెస్ అంచనా వేసి తగిన ఆర్థిక సహాయం మహిళా సంఘం ద్వారా పొందే అవకాశం ఉంది. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నామన్నారు.






# యువ బాక్సర్లకు అన్నదానం

## బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట జనగామ నియోజకవర్గంఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవ స్ఫూర్తితో హైదరాబాదు లోనీ ,షేక్పేట్ లో జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో భాగంగా తెలంగాణ అన్ని జిల్లాల నుంచి విచ్చేస్తున్న బాక్సర్లకు , పల్లా రాజేశ్వర్ రెడ్డిఅభిమాని ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన బాక్సర్లకు ఆకలి తీర్చాలని కోరికతో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాను అన్నారు జనగామ జిల్లాలోని గెలుచుకున్న బౌన్సర్లకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో యువకుడు గల్లంతు.



మన సాక్షి గొంతుక ప్రతినిధ (పాపన్నపేట జూలై 27 )మంజీరా నదిలోస్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు మంజీరా నదిలో గల్లంతైన సంఘటన మండల పరిధిలోని రామతీర్థంలో ఆదివారం సాయంత్రం సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన శైబాజ్(25) ఆదివారం మధ్యాహ్నం సమయంలో స్నేహితులతో కలిసి రామతీర్థం బ్రిడ్జ్ వద్ద మంజీరా నదిలో సరదాగా ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు శైబాస్ నీటిలో మునిగిపోయాడు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నదిలో నీటి ప్రవాహం ఉంది. దీంతో శైబాజ్ నీటిలో కొట్టుకుపోయి ఉంటాడని స్థానికులు, పోలీసులు భావిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీం మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేదు. చీకటి పడటంతో గాలింపు చర్యలు ఆపివేసారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు,బచారం గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.